## విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల సోమవారం 5 ఆగస్టు 2024 పేజీలు : 4 వేల : 2.00


## జమ్మికుంటలో స్నేహితుల దినోత్సవ వేడుకలు



జమ్మికుంట,ఆగష్టు4 ( మన వార్త ప్రతినిధి ) కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో భాగంగా బాల్య మిత్రుల సేవా సమితి జమ్మికుంట జడ్పీ ఉన్నత పాఠశాల 1983- 84 బ్యాచ్ బాల్యమిత్రులు ఆదివారం రాత్రి జమ్మికుంటలో స్నేహితుల దినోత్సవాన్ని నిర్వహించారు. 2019లో బాల్య మిత్రుల సేవా సమితిని పూర్వ విద్యార్థులు ఏర్పాటు చేసి సామాజిక కార్యక్రమాల్లో పాలుపంచుకుంటున్నామని సేవా సమితి ప్రతినిధులు అన్నారు. సేవా సమితి అధ్యక్షులు జి బలరాం ప్రతినిధులు కే గణపతి, సాంబయ్య, ప్రకాష్, సమ్మయ్య, వెంకటేష్, కొమురయ్య,హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## లోకల్ బాడీ ఎన్నికలపై
# పీసీసీ ఫోకస్




**మన వార్త** లోకల్ బాడీ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలను గెలుచుకునేందుకు ఇప్పటి నుంచే పీసీసీ కార్యాచరణను సిద్ధం చేస్తున్నది. మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీలు, మాజీ జడ్పీటీసీలతో పాటు గ్రామ, మండల, జిల్లా స్థాయి నాయకులతో అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా సమావేశాలు నిర్వహించేందుకు ప్లాన్? చేస్తున్నది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని సెగ్మెంట్లలో సాగనున్న ఈ సమావేశాలకు స్థానిక ఎమ్మెల్యేతోపాటు ఆ జిల్లాకు చెందిన మంత్రి, ముఖ్య నేతలు చీఫ్ గెస్టులుగా హాజరయ్యేలా పీసీసీ నాయకత్వం షెడ్యూల్ ను రెడీ చేస్తున్నది.నియోజకవర్గస్థాయి సమావేశాల తర్వాత జిల్లా స్థాయిలోనూ సమావేశాలు నిర్వహించాలనుకుంటున్నది. జిల్లా స్థాయి మీటింగ్స్?కు సీఎం రేవంత్?రెడ్డితో పాటు ఏఐసీసీ నేతలు అటెండ్ అయ్యేలా పీసీసీ ప్రణాళిక రెడీ చేస్తున్నది. ఈలోపే గ్రామ, మండల, జిల్లా స్థాయిలో ఉన్న ప్రధాన సమస్యలను స్థానిక నేతలు గుర్తించి వాటిని పీసీసీ దృష్టికి తీసుకురావాలని గాంధీ భవన్ నుంచి ఆయా జిల్లాల కాంగ్రెస్ నేతలకు ఆదేశాలు వెళ్లాయి. సెప్టెంబర్ ఆఖరులో సర్పంచ్ ఎన్నికలు జరిగే అవకాశం ఉ ండడం.. ఆ తర్వాత ఎంపీటీసీ, జెడ్పీటీసీలకు ఎన్నికలు జరిగే చాన్స్? ఉన్నందున మెజార్టీ పంచాయతీలను, మండల పరిషత్తులను, జిల్లా పరిషత్తులను దక్కించుకోవాలని కాంగ్రెస్? పార్టీ భావిస్తున్నది. ఇందులో భాగంగా ఇప్పటి నుంచే పీసీసీ ప్రణాళికను తయారు చేస్తున్నది. పార్టీల రహితంగా పంచాయతీ ఎన్నికలు జరగనున్నప్పటికీ స్థానికంగా మాత్రం పార్టీల ప్రభావం స్పష్టంగా కనిపిస్తుంది. అందుకే పంచాయతీ ఎన్నికలను కాంగ్రెస్ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. గ్రామాల్లోని పార్టీ లోకల్? లీడర్లను పంచాయతీ ఎన్నికల బరిలో నిలిపి వారిని గెలిపించుకునే బాధ్యతను స్థానిక ఎమ్మెల్యేకు అప్పగించనుంది. ఈలోపే పంచాయతీల వారీగా ఉన్న సమస్యలు అధ్యయనం చేసి, వాటిని పరిష్కరించడంపై దృష్టి పెట్టాలని ఆయా నియోజకవర్గ పార్టీ ఎమ్మెల్యేలను పీసీసీ ఆదేశించింది. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు పార్టీల పరంగా జరగనున్నాయి. వాటిలో మెజార్టీ స్థానాలు దక్కించుకోవాలని కాంగ్రెస్? ప్రయత్నిస్తున్నది. ముఖ్యంగా పంట రుణమాఫీ అ మలును ప్రతి పల్లెకు..ప్రతి గడపకు తీసుకెళ్లేలా గ్రామ, మండల స్థాయి కేడర్?కు పీసీసీ తగిన ఆదేశాలు ఇచ్చిం ది. అధికారంలోకి వచ్చిన 8 నెలల్లోనే ఆరు గ్యారెంటీలను అమలు చేయడంతో పాటు ప్రజా పాలనపై విస్తృతంగా ప్రచారం చేపట్టాలని పీసీసీ భావిస్తున్నది.

## క్రీడా ప్రాంగణంలో ఆట వస్తువులు కాదు పిచ్చి మొక్కలు




**జహీరాబాద్, ఆగస్టు 4(మన వార్త ప్రతినిధి):** క్రీడా ప్రాంగణాల్లో ఆట వస్తువులకు బదులు పిచ్చి మొక్కలను పెంచుతున్నారని కాలని వాసులు ఆరోపిస్తున్నారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా ఆదివారం పట్టణంలోని క్రీడా ప్రాంగణాన్ని పరిశీలించారు. జహీరాబాద్ పురపాలక సంఘం పరిదిలో ఉన్న క్రీడా ప్రాంగణంలో ఏ ఒక్క ఆట వస్తువు లేదని, అందుకు బదులు పిచ్చి మొక్కలు పెరిగి, విషపూరిత సర్పాలకు నిలయంగా క్రీడా ప్రాంగణం మారిందని సిపిఎం నాయకులు, కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. క్రీడా ప్రాంగణాలు అభివృద్ధి చేసి, అవసరమైన ఆట వస్తువులను ఏర్పాటు చేసి అందుబాటులో లోకి తీసుకురావాలని కోరుతున్నారు. 7వ రోజు బస్తీ బాటలో మాణిక్ ప్రభు వీధిలో పర్యటించారు. కాలనీ వాసుల విలాసవంతానికి విద్యార్థులు, యువకులు ఆటలు ఆడేందుకు ఉపయోగ పడే క్రీడా ప్రాంగణం అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు బక్కన్న, నరేష్, కాలని వాసులు మహేష్, తదితరులు ఉన్నారు.

# త్వరలో కొత్త పెన్షన్లు...



**మన వార్త** ప్రజలు అనేక ఆకాంక్షలతో వారి సమస్యలను ప్రజావాణి ద్వారా ప్రభుత్వం దృష్టికి తెస్తున్నారని, వాటిని వీలైనంత తొందరగా పరిష్కరించడానికి కృషి చేయాలని నోడల్ అధికారిని ఆదేశించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క.త్వరలోనే అదనపు సిబ్బందిని కేటాయించనున్నట్లు తెలిపారు. ఎక్కువగా రేషను కార్డులు, ధరణి సమస్యలు, పింఛన్లకు సంబంధించినవే ఉంటున్నట్లు గ్రహించిన ఆయన... త్వరలోనే ఆరు గ్యారంటీలలో ప్రకటించిన పెన్షన్లను అందజేస్తామని స్పష్టత ఇచ్చారు. దాని గురించి ఇప్పటికే ప్రభుత్వ స్థాయిలో లోతుగా చర్చ జరిగిందని గుర్తుచేశారు. కొత్త రేషను కార్డుల జారీకి సంబంధించి మూడు రోజుల క్రితం జరిగిన కేబినెట్ భేటీలో చర్చించి ఒక సబ్ కమిటీని ఏర్పాటు చేశామని, విధివిధానాలు ఖరారైన వెంటనే ప్రభుత్వం నిర్ణయం తీసుకుని డ్రైవ్ ప్రారంభిస్తుందన్నారు. స్టేట్ ప్లానింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ చిన్నారెడ్డి, ప్రజావాణి నోడల్ ఆఫీసర్ దివ్యతో సచివాలయంలో ఆదివారం నిర్వహించిన రివ్యూ సందర్భంగా డిప్యూటీ సీఎం పై క్లారిటీ ఇచ్చారు. అవకాశం ఉన్న ప్రతీ ఫిర్యాదుకు పరిష్కారం చూపాలని, ఇక నుంచి ప్రతీ మూడు నెలలకు ఒకసారి తాను ప్రజావాణికి వచ్చిన గ్రీవెన్స్, పరిష్కారం అయిన అంశాలు, పెండింగ్‌లో ఉన్నవి, ప్రభుత్వ జోక్యం అవసరమైనవి... ఇలా అన్ని కోణాల నుంచి సమీక్షించనున్నట్లు తెలిపారు. ప్లానింగ్ డిపార్టుమెంటు నిర్వహించే ఈ రివ్యూలో ప్రభుత్వం తీసుకునే పాలసీలకు మార్పులు అవసరమని నోడల్ ఆఫీసర్ భావించినట్లయితే వాటిని రాతపూర్వకంగా తెలియజేయాలని దివ్యకు సూచించారు. సాధ్యాసాధ్యాలను పరిశీలించిన తర్వాత ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంటుందన్నారు. ప్రజావాణికి వస్తున్న ఫిర్యాదులు, వాటికి చూపుతున్న పరిష్కారం, ప్రజల నుంచి వస్తున్న స్పందన తదితరాలపై నోడల్ ఆఫీసర్ నుంచి డిప్యూటీ సీఎం వివరాలు తెలుసుకున్నారు. ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తుల్లో ఏ శాఖకు చెందినవి ఎక్కువగా ఉన్నాయో ఆరా తీశారు. పరిష్కరించే క్రమంలో ఆయా శాఖల అధికారులు, జిల్లా కలెక్టర్ల వైఖరిని అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదును స్వీకరించిన తర్వాత మొబైల్ ఎస్ఎంఎస్ ద్వారా సమాచారం ఇవ్వడంతో పాటు పరిష్కారమైన తర్వాత మళ్ళీ ఒక ఎస్ఎంఎస్ ద్వారా తెలియజేస్తున్నట్లు నోడల్ ఆఫీసర్ దివ్య వివరించారు. కానీ అప్లికేషన్ ఇచ్చిన తర్వాత పరిష్కారం అయ్యేంత వరకు అది ఏ దశలో ఉందో తెలుసుకునే ట్రాకింగ్ సిస్టమ్ లేదని, ఇది కూడా అందుబాటులోకి వస్తే ప్రజలకు సగం ఆందోళన తగ్గుతుందని, దీన్ని అమలులో పెట్టడానికి ప్రయత్నాలు జరుగుతున్నట్లు డిప్యూటీ సీఎంకు దివ్య వివరించారు. కొత్త రేషన్ కార్డుల కోసం వస్తున్న దరఖాస్తుల విషయంలో ప్రజలకు అనేక ఇబ్బందులున్నాయని డిప్యూటీ సీఎంకు ఆమె వివరించగా, రేషను కార్డులు కేవలం రేషను దుకాణాల ద్వారా సరుకులు అందుకోవడానికి మాత్రమే ఉపయోగపడేలా ప్రభుత్వం ఆలోచిస్తున్నదని, సంక్షేమ పథకాలు పొందేందుకు వేరే రకమైన గుర్తింపు కార్డులు ఇవ్వాలనే చర్చ జరుగుతున్నదని, దీనిపై త్వరలోనే నిర్ణయం జరుగుతుందని డిప్యూటీ సీఎం వివరించారు.


## వేములవాడ రాజన్న ఆలయంలో
# భక్తుల సౌకర్యార్థం బ్రేక్ దర్శనం



**మన వార్త** శ్రావణ మాసం సందర్భంగా వేములవాడ రాజన్న ఆలయంలో భక్తుల సౌకర్యార్థం సోమవా రం నుంచి బ్రేక్ దర్శనం ఏర్పాటు చేయనున్నట్టు ఆలయ ఈఈ రాజేశ్ తెలిపారు.ఆలయానికి భక్తుల రద్దీ పెరుగుతున్న క్రమంలో బ్రేక్ దర్శనం ఏర్పాట్లు చేశారు.ఎంట్రీ టికెట్ ధర రూ. 300గా నిర్ణయించారు. రోజులో రెండుసార్లు ఉదయం 10:15 నుంచి 11:15 వరకు, సా యంత్రం 4 నుంచి 5 వరకు దర్శనం ఉం టుంది. ప్రత్యేకంగా క్యూలైన్ ఏర్పాటు చేశారు. సోమవారం ఉ దయం 10:15 గంటలకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ బ్రేక్ దర్శనాన్ని ప్రారంభించనున్నారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


# దేశవ్యాప్తంగా కర్ఫ్యూ




**మన వార్త** పొరుగుదేశం బంగ్లాదేశ్‌లో మళ్లీ హింస రాజుకుంది. ఉద్యోగాల్లో రిజర్వేషన్ల విధానాన్ని వ్యతిరేకిస్తూ ప్రధాని షేక్ హసీనా రాజీనామా చేయాలన్న ఏకైక డిమాండ్‌తో విద్యార్థులు సహాయ నిరాకరణ ఉద్యమం చేపట్టారు. హింసాత్మక ఘటనలను దృష్టిలో పెట్టుకుని సోమవారం నుంచి బుధవారం వరకు సెలవులను ప్రకటించింది.ప్రధానితో చర్చలకు తిరస్కరణ.ఆందోళనకారులతో చర్చలకు ప్రధాని ఆహ్వానించినా విద్యార్థులు తిరస్కరించారు. దీంతో ఆందోళన చేస్తున్న వారు విద్యార్థులు కాదు.. ఉగ్రవాదులు అంటూ ప్రధాని హసీనా తీవ్రంగా విమర్శలు చేశారు. ఆందోళనల కారణంగా ఢాకాలోని దుకాణాలు, మాల్స్ మూసివేశారు. దేశంలోని పలు చోట్ల హింసాత్మక ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ఆందోళనకారులు కర్రలు చేతబూని ప్రైవేట్ కార్లు, అంబులెన్స్‌లు, బస్సులు, బైక్‌లు, ఇతర వాహనాలను ధ్వంసం, దగ్ధం చేస్తున్నారు. పోలీస్ స్టేషన్లపై అధికార పార్టీ నేతల నివాసాలు, కార్యాలయాలపై దాడులకు తెగబడ్డారు. వారు దవాఖానలపై కూడా దాడులు చేయడంతో రోగులు, సిబ్బంది తీవ్ర భయాందోళన చెందుతున్నారు. విద్యాశాఖ మంత్రి, సిటీ మేయర్ గృహాలపై కూడా విరుచుకుపడ్డారు. పలు భవనాలను ధ్వంసం చేయడమే కాక పోలీస్ వాహనాలను దగ్ధం చేశారు. సోమవారం భారీ ప్రదర్శన, సామూహిక బైఠాయింపు జరుపుతామని ఆందోళనకు నాయకత్వం వహిస్తున్న నహీద్ ఇస్లామ్ ప్రకటించారు.

## ప్రజలంతా ప్రభుత్వ ఆసుపత్రి సేవలను వినియోగించుకోవాలి



**వేములవాడ, ఆగస్టు 04 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
వేములవాడ ఏరియా హాస్పిటల్ వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ తో కలిసి పర్యవేక్షించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలను రోగుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం వైద్య సేవకు పెద్దపీట వేస్తుందని ప్రభుత్వ ఆసుపత్రిలో నిపుణులైన వైద్యులు మెరుగైన వైద్య సేవలు అందుతాయని ప్రజలంతా ప్రభుత్వ ఆసుపత్రి సేవలను వినియోగించుకోవాలని కోరారు.

## ప్రజాస్వామ్య పద్ధతిలో యూత్ కాంగ్రెస్ ఎన్నికలు నిర్వహించాలి



**- సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్ష అభ్యర్థి మన్నె కృపానందం.**

**గజ్వేల్ ఆగస్టు 4(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
త్వరలో జరగబోయే యూత్ కాంగ్రెస్ ఎన్నికలలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు జోక్యం చేసుకోకూడదని గజ్వేల్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ మన్నే కృపానందం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ గ్రామస్థాయి నుంచి నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవడానికి కులమత భేదాలు తేడా లేకుండా యువకులందరూ నాయకులుగా ఎదగడానికి ప్రజాస్వామ్య పద్ధతిలో యూత్ కాంగ్రెస్ ఎన్నికల నిర్వహించాలని ఆదేశించడం కానీ సిద్దిపేట జిల్లాలో మాత్రం పార్టీ పెద్దలు సీనియర్ నాయకులు వారి వారి సంబంధించిన అభ్యర్థులను ఎన్నికల బరిలో నిలిపి వారికే మద్దతు తెలిపే విధంగా సమావేశాలు నిర్వహిస్తూ సోషల్ మీడియాలో ప్రచారం చేస్తూ మద్దతు ప్రకటిస్తున్నారు. దీని వల్ల పార్టీ కోసం క్రమశిక్షణగా స్వచ్ఛందంగా పనిచేయాలనుకున్న కార్యకర్తలకు అన్యాయం జరుగుతుందన్నారు. కాబట్టి జిల్లాలో సీనియర్ నాయకులు ఎవరు కూడా యూత్ కాంగ్రెస్ ఎన్నికలలో జోక్యం చేసుకోకుండా రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు స్వచ్ఛందంగా ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహించడానికి సహకరించాలని ఆయన పేర్కొన్నారు.

## సిరిసిల్ల నేతన్నాలను ప్రభుత్వం ఆదుకోవాలి



**-సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 4 (మన వార్త ప్రతినిధి )**
రాజన్న సిరిసిల్ల: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో 14 రోజులుగా దీక్షలు చేస్తున్న చేనేత కార్మికులకు మద్దతుగా సంఘీభావం తెలిపిన.సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో అగ్గిపెట్టలో సైతం చీరను మడిచిపెట్టిన చేనేత కార్మికుల కష్టాన్ని కలను ప్రభుత్వం గుర్తించాలని అదేవిధంగా 25 వేల మగ్గాల మీద పనిచేసే కార్మికులు వారి కుటుంబాలను ఆదుకోవాలని గతంలో మాదిరిగా ఫోర్త్ క్యాటగిరిలో వారికి కరెంటు అందించాలని దానికి సబ్సిడీ అందే విధంగా చూడాలని, బతుకమ్మ చీరలు ఆర్డర్ ను చేనేత కార్మికుల ఇవ్వాలని ఇచ్చే ఆర్డర్ను సైతం జనవరిలోనే అదే విధంగా చూడాలని అదేవిధంగా ప్రైవేటు వస్త్ర పరిశ్రమ యాజమాన్యాలు చేనేత కార్మికులు ఆదుకోవడానికి ముందుకు రావాలని ప్రైవేటు ఆర్డర్స్ ను కూడా వారికి ఇవ్వాలని ఈ సందర్భంగా వారు కోరారు, ప్రభుత్వం కూడా తక్షణమే స్పందించి చేనేత కార్మికులను తక్షణమే ఆదుకోవాలని ఈ సందర్భంగా చేనేత కార్మికులు అధైర్య పడకండి తొందరపాటు నిర్ణయాలతో కుటుంబాలను చిన్నభిన్నం చేయవద్దని మీ పోరాటానికి అండగా ఉంటానని వారు కోరారు, ఈ కార్యక్రమంలో సిరిసిల్ల జిల్లా కార్యదర్శి వేణు,ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రాములు, పట్టణ మండల నాయకులు వస్త్ర కుటీర పరిశ్రమ నిర్వాహకులు చేనేత కార్మికులు పాల్గొన్నారు.

## ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 4 (మన వార్తా ప్రతినిధి )**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐసిడిఎస్ కొత్తగూడెం ప్రాజెక్ట్ చిట్టీ రామవరం. 11 వ వార్డు 1,2 సెంటర్స్ నందు ప్రపంచ తల్లిపాలా వారోత్సవాలలో భాగంగా వార్డులోని బాలింతలు గర్భిణీ స్త్రీలకు పలు సూచనలు చేయటం జరిగింది బిడ్డ పుట్టిన వెంటనే తల్లిపాలు పట్టించాలని తల్లిపాలు పిల్లలకు అమృతంతో సమానమని అదేవిధంగా బిడ్డకు వెచ్చదనాన్ని కల్పించాలని బొడ్డు శుభ్రత గురించి మరియు తల్లి బిడ్డలకు పలు ఆరోగ్య సూచనలు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు భాస్తీ ధవాఖాన నర్స్ వసంత,అంగన్వాడీ టీచర్స్ శ్రీదేవి, తులసి బాయ్, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## గుండెపోటుతో సీనియర్ పాత్రికేయుడు మృతి



**శంకరపట్నం,ఆగస్ట్ 04(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
శంకరపట్నం మండలం కొత్తగట్టు గ్రామానికి చెందిన సీనియర్ పాతికేయుడు, న్యాయవాది బాణాల శ్యాంసుందర్(60) హుజురాబాద్ లో నివాసం ఉంటున్నాడు, తన నివాసంలో ఆదివారం వేకువజామున గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు వరంగల్ కు తరలిస్తుండగా మార్గమధ్యలో మరణించాడు.వివిధ పత్రికలల్లో జర్నలిస్ట్ గా పనిచేసి, న్యాయవాది వృత్తిలోకి అడుగుపెట్టి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారు.కాగా నియోజకవర్గంలోని న్యాయవాదులు,జర్నలిస్ట్ లు, ప్రజా ప్రతినిధులు సంతాపం వ్యక్తం చేశారు.

## కేశవపట్నం విద్యార్థినికి అరుదైన గౌరవం

**శంకరపట్నం,ఆగస్టు 04(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గం శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామానికి చెందిన విద్యార్థినికి అరుదైన గౌరవం దక్కింది. శంకరపట్నం ఆదర్శ పాఠశాలలో ఇంటర్ రెండో సంవత్సరం చదువుతున్న కేశవపట్నం గ్రామానికి చెందిన నబా మహమ్మద్,సకుర సైన్స్ ప్రోగ్రాం పేరిట రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ మండలి నిర్వహించిన పోటీల్లో ప్రతిభ చూపి జపాన్ పర్యటనకు ఎంపికైంది.ఈ సందర్భంగా ఆమెను రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్ ఈవీ నరసింహారెడ్డి సన్మానించి అభినందించారు. జిల్లా వ్యాప్తంగా ఈ విద్యార్థినికి ప్రశంసలు కురిపిస్తున్నారు.

## సెల్ ఫోన్ల రికవరీ కోసం ప్రత్యేక టీం ఏర్పాటు




**-మందమర్రి పరిధిలో ఇప్పటి వరకు పోగొట్టుకున్న,చోరికి గురైన 90 మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేత.**
**-ఫోన్ల రికవరీలో ప్రముఖ పాత్ర వహించిన కానిస్టేబుల్ శ్రీనివాస్ ను అభినందించిన ఎస్.ఐ**

మంచిర్యాల్ ఆగస్టు 04 ( మన వార్తా ప్రతినిధి )
గత సంవత్సరం పోర్టల్ ప్రారంభమైన నాటి నుండి ఇప్పటి వరకు మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో 90 ఫోన్ లను రికవరీ చేసి బాధితులకు అందించడం జరిగిందని, ఎవరైన మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన వెంటనే నందు బ్లాక్ చేసి, పోలీసు స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని సూచించారు.పోయిన లేదా చోరీకి గురైన మొబైల్ ఫోన్లను త్వరితగతిన పట్టుకోవడానికి వెబ్సైట్ ఎంతో ఉపయోగపడుతుందని వెబ్సైట్లో వినియోగదారులు వివరాలను నమోదు చేసుకుంటే మొబైల్స్ ని ఈ పోర్టల్ ద్వారా సులభంగా స్వాధీనం చేసుకునే ఆస్కారం ఉంటుందని ఎస్.ఐ తెలిపారు.పోయిన సెల్ ఫోన్ పట్ల అశ్రద్ధ చేస్తే ఫోన్లలో ఉన్న వ్యక్తిగత ఆధారం గురించి నష్టాన్ని కాజేస్తుందన్నారు. ఇది వ్యక్తిగత సామాజిక భద్రతకు భంగం కలుగుతుందన్నారు. అదే విదంగా ఎవరైనా సెకండ్ హాండ్ ఫోన్ లు కొనే ముందు అప్లికేషన్లో అట్టి ఫోన్ యొక్క వివరాలను అనగా %×వీజు×% నంబర్లు నమోదు చేసి చెక్ చేసుకోవాలని తద్వారా అట్టి ఫోన్ ఆ ఫోన్ యొక్క స్టేటస్ తెలుస్తుంది అన్నారు. అదేవిధంగా ఎవరికైనా సెల్ఫోన్లు దొరికితే పోలీస్ స్టేషన్లో గాని లేదా ఆ నెంబర్ వారికి ఫోన్ చేసి వారికి అప్పగించాల్సిందిగా సూచించారు.

## పెరిగిన ధరలకనుగుణంగా వ్యవసాయ కూలి రేట్లు పెంచాలి




**-ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో వ్యవసాయ కూలీలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి రేపాకుల శ్రీనివాస్...**
**-జిల్లా ప్రధాన కార్యదర్శి...**
**-తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 4 (మన వార్త ప్రతినిధి)**
సుజాత నగర్:2024ఆగష్టు4, ఆదివారం: పెరిగిన నిత్యావసర వస్తువుల ధరల ప్రకారం వ్యవసాయ కూలి రేట్లు పెంచాలని , ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో వ్యవసాయ కార్మికులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఆదివారం నాడు సుజాతనగర్ లో సంఘం మండల జనరల్ బాడీ సమావేశం గండమాల భాస్కర్ అధ్యక్షతన జరిగింది, ఈ సమావేశం లో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వల్ల నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయని అన్నారు, పెరిగిన ధరలకనుగుణంగా వ్యవసాయ కార్మికుల కూలి రేట్లు పెంచాలని కోరారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూలి రేట్లు పెంచుతూ కొత్త జీవో ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో వ్యవసాయ కార్మికులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు, భూమి లేని నిరుపేదల సమగ్రంగా సర్వే చేయాలని కోరారు, మండలంలో ఉపాధి హామీ బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని వెంటనే పెండింగ్ బిల్లులు ఇవ్వాలని డిమాండ్ చేశారు, సిఐటీయు జిల్లా కమిటీ సభ్యులు వీర్ల రమేష్ మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులంతా ఐక్యం కావాలని పిలుపునిచ్చారు, పేదలకు అండగా వ్యవసాయ కార్మిక సంఘం ఉంటుందని తెలిపారు,ఈ కార్యక్రమంలో జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షులు కాట్రాల తిరుపతి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు సోలం నాగరత్నం,ఆకునూరి పద్మ, కొప్పుల సత్యావతి,పెద్దమల అనసూర్య,సట్టు శైలజ,వీర్ల రమణ, బత్తుల కళావతి , తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ పాత్రికేయుడు శ్యాంసుందర్ ఆకస్మిక మృతిపై ఎమ్మెల్యే దిగ్భ్రాంతి



**శంకరపట్నం,ఆగస్ట్ 04(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
సీనియర్ పాత్రికేయుడు, న్యాయవాది బాణాల శ్యాంసుందర్ ఆదివారం హఠాన్మరణం చెందడం దిగ్భ్రాంతికి గురిచేసిందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.విలువలు,నిబద్ధతకు శ్యాంసుందర్ మారుపేరని ఎమ్మెల్యే కొనియాడారు.శంకరపట్నం, సైదాపూర్, హుజురాబాద్ లలో వివిధ పత్రికల్లో పని చేసిన శ్యాంసుందర్ ప్రజలు,రాజకీయ పార్టీల నాయకులు, అధికారులతో సత్సంబంధాలు కొనసాగించారని,అందరితో మంచివాడుగా గుర్తింపు పొందారని ఆయన పేర్కొన్నారు. శ్యాంసుందర్ మృతికి ఆయన తీవ్ర సంతా పాన్ని,కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## అక్రమ రిజిస్ట్రేషన్లు చేసి బదిలీ పై వెళ్లిన ఓ సబ్ రిజిస్ట్రార్




**- ఒకే రోజు 350 డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్.**
**- ఏసీబీ తనిఖీల సమయంలో 96 వేల నగదును బయటికి విసిరిన అధికారి.**

**హైదరాబాద్ ఇన్చార్జి భాస్కర్ చారి, ఆగస్టు 5, (మనవార్త)**
సంగారెడ్డి జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలో ఇటీవల బదిలీపై వెళ్లిన ఓ సబ్ రిజిస్ట్రార్ వెళ్తూ వెళ్తూ పెద్ద ఎత్తున అక్రమ రిజిస్ట్రేషన్లు చేశాడు. ఒకేరోజు 10 కాదు 20 కాదు ఏకంగా 350 డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ చేశాడు. ఒకేరోజు ఇన్ని డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్లు అవ్వడంతో అనుమానం వచ్చిన ఏసీబీ అధికారులు గురువారం సాయంత్రం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. గురువారం నుంచి శుక్రవారం ఉదయం వరకు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్లు జరిగిన డాక్యుమెంట్లను,రికార్డ్ లను క్షుణ్ణంగా పరిశీలించారు.తనిఖీలు చేస్తున్న క్రమంలో కార్యాలయంలో ఉన్న ఓ అధికారి కిటికీలోంచి రూ.96 వేల నగదు ను బయటికి విసిరి వేయడం కలకలం సృష్టించింది. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో పని చేస్తున్న ఇద్దరు అధికారులను, అనుమానాస్పదంగా ఉన్న 64 డాక్యుమెంట్లను ఏసీబీ అధికారులు హైదరాబాద్ కు తరలించినట్లు తెలుస్తోంది. ఏసీబీ అదుపులో ఉన్న అధికారులిద్దరు ప్రభుత్వ భూములను అక్రమంగా రిజిస్ట్రార్ చేసినట్టు ఏసీబీ అధికారులు భావిస్తున్నారు. ఈ తనిఖీలు జిల్లా ఏసీబీ అధికారులకు తెలియకుండా హైదరాబాద్ లోని రాష్ట్ర కార్యాలయం నుంచి వొచ్చిన ఏసీబీ అధికారుల బృందం చేసినట్టు తెలిపారు.

## హాలో మాల ఛలో ఢిల్లీ




**జహీరాబాద్, ఆగస్టు 4( మన వార్త ప్రతినిధి):** ఉమ్మడి మాల సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో హలో మాల చలో ఢిల్లీ కార్యక్రమానికి పూనుకున్నట్లు తెలిసింది. ఈ నెల 11, 12 తేదీ లలో ఢిల్లీ జంతర్ మంతర్ లో మహా ధర్నా నిర్వస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం అందింది. మాల ఆఫ్ ఇండియా సంఘం జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తి, కార్యదర్శి కాసర్ల యాదగిరి, రాష్ట్ర అధ్యక్షులు జూపాక సుధీర్ ల సమన్వయంతో ఈ కార్యక్రమానికి పూనుకున్నారు. ఎస్సి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి బ్యానర్ ఆధ్వర్యంలో, సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా ఉద్యమాల నిర్వహణకు కార్యాచరణ నిర్ణయించారు. భాగంగా అన్ని జిల్లా కేంద్రాల్లో ఈ నెల 5న కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నా, నిరసనలకు పిలుపునిచ్చారు. దశలవారి ఉద్యమాలలో మాలలు బాగస్వాములు కావాలని, జరిగే అన్ని కార్యక్రమాల ను సోషల్ మీడియా లో విస్తృతంగా ప్రచారం చేయాలని, రాష్ట్రంలోని అన్ని మాల సంఘాలు ఏకమయ్యి, ఐక్య ఉద్యమాలతో, న్యాయ పోరాటానికి సిద్ధం కావాలని నిర్ణయించారు. అన్ని రాజకీయ పార్టీల్లో ఉన్న మాల నాయకులు ఎమ్మెల్యే లు, మంత్రులు, అధికారులు, యువకులు మహిళలు, విద్యార్థి సంఘాలను సంప్రదించి, వారి సహకారంతో వర్గీకరణ వ్యతిరేక కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు.

# పుట్టుకతో వికలాంగుడు



**-కానీ సమాజసేవ లో ముందు ఉన్న వికలాంగుడు ఓదెల నరేష్.**

**వేములవాడ ఆగస్టు 04 ( మనవార్త ప్రతినిధి )**
ఇలాంటి వికలాంగుడికీ ఏదైనా చిన్నపాటి ఉద్యోగం కల్పిస్తే తన వృద్ధులైన అమ్మ నాన్నను పోషించు చుకొంటాడు ప్రభుత్వం అయినా అధికారులు అయినా ఆదుకోవాలసిన అవసరం ఎంతో ఉంది.ఈ రోజు హన్మకొండ జిల్లా కొత్తకొండ వీరభద్ర స్వామి దేవస్థాన ఆవరణలో పులిహోర పంపిణీ చేసిన ఓ నిరుపేద వికలాంగుడు ఓదెల నరేష్ కరీంనగర్ జిల్లా గంగాధర మండలం కు గర్శకుర్తి గ్రామానికి చెందిన ఓ నిరుపేద కుటుంబనికి చెందిన ఓ మధ్యతరగతి కుటుంబనికి చెందిన వికలాంగుడు ఓదెల నరేష్ ఈ రోజు కొత్తకొండ వీరభద్రస్వామి దేవస్థాన ఆవరణలో వృద్దులకు పులిహోర ప్యాకెట్టు పంపిణీ చేసారు వికలాంగుడు నరేష్ తల్లిదండ్రులు వృద్ధులు పనిచేయని స్థితిలో ఉన్నారు. అయినా ఈ వికలాంగుడు కూలి పని చేసుకుంటూ రోజుకు 200 లేదా 300 రూపాయలతో వచ్చిన కొంత డబ్బుతో ఇలాంటి మంచి సేవ కార్యక్రమలు చేసి పలువురికి ఆదర్శ%శీ%గా నిలుస్తున్నాడు. వికలాంగుడు నరేష్ డిగ్రీ%డ%ఐటిఐ వరకు చదువుకున్నాడు 2011నుండి పోటీ పరీక్షలు రాసిన ఏనాడూ విజయం దక్కలేదు అని కన్నీరు మున్నీరు అయ్యాడు దయచేసి ఇప్పటికైనా ప్రభుత్వం అయినా అధికారులు అయినా ఈ వికలాంగుడిని గుర్తించి ఏదైనా చిన్నపాటి ఉద్యోగం కల్పిస్తే తన తల్లిదండ్రులను పోషించుకుంటూ జీవనం గడుపుతా అంటున్నాడు. వికలాంగుడు ఓదెల నరేష్

## శ్రీ సత్య సాయి సమితి ఆద్వర్యంలోసేవా కార్యక్రమాలు



**శంకరపట్నం,ఆగస్ట్ 04(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
శ్రీ సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో కరీంపేట గ్రామంలో గ్రామ సేవ మరియు శ్రీ సత్యసాయి బాలవికాస్ ద్వారా ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోటుబుక్కులు, పెన్నులు,పెన్సిళు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ సత్య సాయి సేవ సమితి జిల్లా అధ్యక్షులు లింగమూర్తి హాజరై మాట్లాడుతూ.. మానవసేవే మాధవసేవ అని గ్రామ సేవ ద్వారా గ్రామంలో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని భవిష్యత్ తరాలను ఆధ్యాత్మికతవైపు, క్రమశిక్షణ వైపు మళ్లించేందుకు ప్రతి ఒక్కరు పాటుపడాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం గ్రామంలో బాలసేవ,గృహ భజనలు చేసి క్రీడా ప్రాంగణం వద్ద మొక్కలు నాటి మురికి కాలువలలో బ్లీచింగ్ పౌడర్ చల్లారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి సేవ సమితి సభ్యులు లక్ష్మీపతి,తనుకు ఓంకారం,నరేష్, మహేష్, వరుణ్, కృష్ణ, సతీష్, రాంప్రసాద్, సౌమ్య, సరిత, గుర్రం సంతోష్, సంబు తిరుపతి, రాసమల్ల శ్రీనివాస్, మేడిశెట్టి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుల దినోత్సవాన్ని జరుపుకున్న విజయదశమి గోల్డ్ కిట్టి పార్టీ సభ్యులు



**వేములవాడ ఆగస్టు 4(మన వార్త ప్రతినిధి కొమురవెల్లి సంతోష్ కుమార్)**
వేములవాడ పట్టణంలో ఆదివారం రోజున విజయదశమి గోల్డ్ కిట్టి పార్టీ ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవం సందర్భంగా ఆదివారం రోజున 30 మంది సభ్యులు స్నేహితుల దినోత్సవం కార్యక్రమం ఘనంగా జరుపుకున్నారు. ఒకరికొకరు ఫ్రెండ్షిప్ డే బ్యాండ్ కట్టుకొని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో కిట్టి పార్టీ సభ్యులందరూ పాల్గొనడం జరిగింది.

## ప్రమాదం జరిగితే గాని పట్టించుకోరట...



**-ప్రమాదం జరిగిందా అని ఎదురు ప్రశ్నట**

**జహీరాబాద్, ఆగష్టు 4( మన వార్త ప్రతినిధి):**
కల్వర్టు పై గొయ్యి ఏర్పడి, ఆందోళనలకు గురౌతూ, సమస్య పరిష్కరించాలని అధికారులను కోరితే...ప్రమాదం జరిగిందా...అని ఎదురు ప్రశ్న వేస్తున్నారని వాహన చోదకులు విచారం వ్యక్తం చేస్తున్నారు. జహీరాబాద్ పట్టణ పురపాలక సంఘం కార్యాలయానికి కూత వేటు దూరంలో ఉన్న కల్వర్టు మధ్యభాగం ధ్వంసమై ప్రమాదకరమైన పెద్ద గొయ్యిగా ఏర్పడింది. బాగారెడ్డి పల్లి శాంతి నగర్ మొదటి మూల మలుపులో ఉన్న కల్వర్టు పై ఏర్పడిన గొయ్యికి ఇప్పటికైన మరమత్తులు చేయాలని అక్కడి నుండి ప్రయాణించే ప్రజలు కోరుతున్నారు. ఒక వేళ అక్కడ ఏదైనా ప్రమాదం సంభవిస్తే సంబంధిత శాఖా అధికారులే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరిస్తున్నారు.

## యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్ష బరిలో రాచపల్లి సాగర్..



**జమ్మికుంట, ఆగస్టు 03( మన వార్త ప్రతినిధి):**
తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎన్నికల నేపథ్యంలో జమ్మికుంట మండల అధ్యక్ష పదవికి విలాసగర్ గ్రామానికి చెందిన రాచపల్లి సాగర్ పోటీ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా తనను ఆశీర్వదించాలని, ప్రతి ఒక్క యువజన కాంగ్రెస్ కార్యకర్త ఈ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకొని తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# ఎమ్మెల్యే శ్రీనివాస్ సారధ్యంలోనే వేములవాడ అభివృద్ధి



**-రాజన్న ఆలయానికి 50 కోట్లు కేటాయించిన సందర్భంగా 50 కోడెలతో మొక్కు చెల్లించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.**

**వేములవాడ ఆగస్టు 04 ( మన వార్త ప్రతినిధి )**
వేములవాడ రాజన్న ఆలయానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 50 కోట్లు కేటాయించిన సందర్భంగా వేములవాడ పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి ఎంతో ఇష్టమైన కోడె ముక్కులను కాంగ్రెస్ పార్టీ తరపున 50 కోడెలను కట్టేశారు.వారు మాట్లాడుతూ వేములవాడ పట్టణంతోపాటు నియోజకవర్గ అభివృద్ధి కేవలం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తోనే సాధ్యమని అన్నారు.గత పాలకుల నిర్లక్ష్యంతో వెనక్కి వెళ్లిపోయిన 20 కోట్ల నిధులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన వీటిడిఏ సమావేశం ఏర్పాటుచేసి తిరిగి పోయిన నిధులను తెప్పించిన ఘనత ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి దక్కుతున్న అన్నారు.వేములవాడ రాజన్న అభివృద్ధికి మొన్న జరిగిన అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో బడ్జెట్ పుస్తకాల్లో 50 కోట్లు కేటాయించడం పట్ల కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.. ఇందుకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మంత్రివర్యులు దుద్దుల శ్రీధర్ బాబు పొన్నం ప్రభాకర్ లకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.గత పాలకుల అసమర్థత వల్ల వేములవాడ రాజన్న దేవాలయం అభివృద్ధిలో వెనుకబడిపోయిందని వాళ్లలాగా గొప్పలకు పోయి ఏడ వంద కోట్లు కేటాయిస్తామని ఏనాడు అనలేదని కానీ బడ్జెట్లో 50 కోట్లు కేటాయించి వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధిపై మాకు ఉన్న చిత్తశుద్ధిని నిరూపించుకున్నామన్నారు.

## జాతీయస్థాయి కిక్ బాక్సింగ్ టెక్నికల్ సెమినార్ లో పాల్గొన్న మాస్టర్




**వేములవాడ ఆగస్టు 04 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
శనివారం రోజున హైదరాబాదులోని మియాపూర్ లో స్థానిక తైక మార్షల్ ఆర్ట్స్ అకాడమీ నందు తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో జాతీయస్థాయి రిఫరీ టెక్నికల్ సెమినార్ నిర్వహించడం జరిగింది ఇట్టి సెమినార్ కి సిరిసిల్ల జిల్లా నుండి స్పోర్ట్స్ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ సిరిసిల్ల డిస్టిక్ ప్రెసిడర్ మాస్టర్ దివ్య కోచ్ లు పిట్టల లత, పాల్గొని అత్యంత ప్రతిభ చూపించి ప్రశంసా పత్రాలను పొందడం జరిగింది వకో ఇండియా కిక్ బాక్సింగ్ ఫెడరేషన్ నుండి ఇంటర్నేషనల్ రెఫ్రి సీమ షైన్ ఈ టెక్నికల్ సెమినార్ని వివరించడం జరిగింది తర్వాత ఇట్టి సెమినార్ను పాల్గొన్న ,గగ్గూరి దివ్య ,పిట్టల లత విజయవంతంగా పూర్తి చేయడం జరిగింది తర్వాత రఫ్రి ప్రశంసా పత్రాన్ని ఇంటర్నేషనల్ రెఫ్రి సీమా షైన్ మరియు తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రామాంజనేయులు అలాగే జనరల్ సెక్రటరీ మహిపాల్ చేతుల మీదుగా అందుకోవడం జరిగింది వీరిని కిక్ బాక్సింగ్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ వోడ్యాల శ్రీనివాస్ అభినందించారు.

## ఫలించిన చర్చలు దీక్ష విరమించిన నేతన్నలు



**-నిమ్మరసం అందజేసి దీక్ష విరమింపజేసిన అదనపు కలెక్టర్**

**సిరిసిల్ల, ఆగస్టు 04, ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
గత కొద్దిరోజులుగా సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నేతన్నలు చేపట్టిన నిరసన దీక్షలు ఆదివారం విరమించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో నేతన్నల సమస్యలపై ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఎన్.ఖీమ్యా నాయక్, సెస్ చైర్మెన్ చిక్కాల రామారావుతో కలిసి చర్చించిన అనంతరం అదనపు కలెక్టర్ సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తాలో దీక్ష స్థలానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నేతన్నలకు నిమ్మరసం అందజేసి దీక్ష విరమింపజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని ప్రకటించారు. పరిశ్రమ తరపున ఇచ్చిన డిమాండ్స్ ఉన్నతాధికారులకు పంపుతామని తెలిపారు.

## బైపాస్ రోడ్డు మరమ్మత్తులు చేపట్టండి



**-సింగరేణి సి.ఎం.డిని సంప్రదించి వినతి అందించిన కూనంనేని**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 4 (మన వారితో ప్రతినిధి)**
కొత్తగూడెం : బొగ్గు రవాణా చేస్తున్న టిప్పర్ లారీలతో అధ్వాహ్నంగా మారిన ఇల్లందు ఆర్ అండ్ బి రోడ్డులు కలిపే కారుకొండ-పోస్ట్ ఆఫీస్ వరకు వున్నా సింగరేణి రోడ్డును తక్షణమే పునర్నిర్మించాలని, అవసరమైన చోట్ల మరమ్మత్తులు చేపట్టాలని సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ బలరాంను కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు కోరారు. సింగరేణి భవన్లో సిఎండిని కలిసిన కూనంనేని వినతిపత్రం అందించి సమస్యను వివరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నిత్యం వందలాదిగా బొగ్గు టిప్పర్లు రాకపోకలు సాగిస్తుండటంతో రోడ్డు ధ్వంసమై ప్రమాదాలు చొచేసుకుంటున్నాయని, ప్రధానంగా కోర్ట్ నుంచి హేమచంద్రాపురం క్రాస్ రోడ్డు వరకు పెద్ద సంఖ్యలో గుంతలు ఏర్పడి రాకపోకలకు అంతరాయం కలుగుతోందని తెలిపారు. తన ప్రతిపాదనపై సిఎండి సానుకూలంగా స్పందించారని, త్వరలో నిధులు మంజూరి చేసి రోడ్డు పునర్నిర్మాణపనులు చేపట్టేందుకు హామీ ఇచ్చినట్లు కూనంనేని తెలిపారు.దమ్మపేట సెంటర్-కుంటినాగులగూడెం రోడ్డు పనులు చేపట్టండి -కూనంనేనిఅధ్వాహ్నంగా మారిన పాల్వంచ దమ్మపేట సెంటర్ నుంచి కుంటినాగులగూడెం ప్రధాన రహదారి మరమ్మతులు, పునర్నిర్మాణ పనులు చేపట్టాలని ఆర్ అండ్ బి అధికారులను కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ఆదేశించారు. రోడ్డు ధ్వంసమై రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని, తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, ప్రజలు, వాహనదారుల ఇబ్బందులను పరిగణలోకి తీసుకొని రోడ్డు పనులు చేపట్టాలని, పనుల నిర్వహణలో నిర్లక్ష్యం తగదన్నారు.

## కవులను ,కళాకారులను సన్మానించుకోవడం మనందరి బాధ్యత



-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సిరిసిల్ల ఆగస్టు 04 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
సిరిసిల్ల పట్టణకేంద్రంలో మాన్య ఫంక్షన్ హాల్ లో నాగుల సత్యనారాయణ గౌడ్ పునస్కార కమిటీ ఆధ్వర్యంలో నాగుల మల్లయ్య 37 వ స్మారక దినోత్సవం సందర్భంగా ప్రముఖ కవి,రచయిత దాశరథి అవార్డు గ్రహీత జూకంటి జగన్నాథం కు కమిటీ ఆధ్వర్యంలో పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.వారు మాట్లాడుతూ నాగుల మల్లయ్య స్మారకర్థం గత కొన్ని సంవత్సరాలుగా పురస్కారాలను అందజేయడం ఎంతో అభినందనీయం అన్నారు.సమాజంలో రుగ్మతలు రూపుమాపడానికి సాంఘిక దురాచారాలను అరికట్టడానికి నాగుల మల్లయ్య ఎంతో కృషి చేశారని కొనియాడారు.కాంగ్రెస్ పార్టీ జెండా ఎత్తుకొని ఈ ప్రాంతంలోని బీసీలను ఐక్యం చేయడానికి ఎంతో ప్రయత్నం చేశారని అన్నారు.సిరిసిల్ల పాత తాలూకాలో స్వాతంత్రం తర్వాత ఒక బీసీ బిడ్డ గెలవడం మొదటిసారి అన్నారు.జూగంటి జగన్నాథం కవిగా రచయితగా ఎన్నో పునస్కారాలు అందుకున్నారని అన్నారు.. నేడు ప్రజా ప్రభుత్వంలో స్వేచ్ఛ వాయువులు పీల్చుకునే ప్రభుత్వం ఉన్న తరుణంలో అవార్డు స్వీకరించడం గర్వకారణం అన్నారు.మన ప్రాంతంలో బలహీనవర్గాలు అణచివేతకు గురయ్యారు కాబట్టే ఇక్కడి నుండి భూ పోరాటాలు పుట్టాయన్నారు.విద్యార్థి దశలో ఉన్నప్పుడు నాగుల మల్లయ్య చేసిన పోరాటాలను వారి ఆలోచన విధానాన్ని చాలా సార్లు విన్నాము..వారి ఆలోచనలు భావితరాలకు అందించవలసిన బాధ్యత మనపై ఉన్నది.ఆనాడు మాటిచ్చా ప్రజలకు సేవకుడిగా ఉంటే తమకు సేవ చేస్తానని ప్రజల్లో ఉంటూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు పోతున్నాం.

# సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సమస్యల పరిష్కారానికి కృషి



**–సమస్యల పరిష్కారంపై రాష్ట్ర ప్రభుత్వం సానుకూలం**

**–పవర్ లూమ్ యజమానులు, ఆసాములతో ఆదివారం సమీక్ష సమావేశంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**సిరిసిల్ల, ఆగస్టు 4, ( మన వార్తా ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**

సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, హ్యాండ్లూమ్ అండ్ టెక్స్ టైల్స్, సెస్ చైర్మన్, అధికారులు, పవర్ లూమ్ యజమానులు, ఆసాములతో ఆదివారం సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పవర్ సబ్సిడీ, కోర్టులో కేసు, ఎస్ ఎస్ ఐ యూనిట్ల అంశాలపై చర్చించారు. అనంతరం ప్రభుత్వ విప్ మాట్లాడారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సమస్యల పరిష్కారం పై రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా ఉందని, సమస్యల పరిష్కారానికి సర్కార్ కట్టుబడి ఉందని ఆ దిశగా ముందుకెళ్తుందని స్పష్టం చేశారు. ఇప్పటికే పలుమార్లు బతుకమ్మ చీరల బకాయిలు విడుదల చేసిందని గుర్తు చేశారు. అలాగే స్కూల్ యూనిఫాం క్లాత్ ఆర్డర్ ను కూడా అందజేసిందని వివరించారు. కోర్టు పరిధిలో ఉన్న అంశాలు మినహా అన్ని సమస్యలు పరిష్కరిష్కారానికి కృషి చేస్తానని భరోసా కల్పించారు. ఇప్పటికే ఇదే విషయమై పలుమార్లు చర్చించామని ముఖ్యమంత్రి, మంత్రితో చర్చించామని గుర్తు చేశారు. ఇతర రాష్ట్రాల్లో పవర్ లూమ్ పరిశ్రమకు అందిస్తున్న రాయితీలు ప్రోత్సాహకాలపై ప్రభుత్వానికి నివేదిస్తామని భరోసా కల్పించారు. ఇదే విషయమై మరో సారి చర్చిస్తామని విప్ ప్రకటించారు. పవర్ లూమ్ పరిశ్రమలో విద్యుత్ సబ్సిడీ సమస్య పరిష్కరిస్తామని సెస్ చైర్మన్ చిక్కాల రామారావు హామీ ఇచ్చారు. ఇక్కడ అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, హ్యాండ్లూమ్ అండ్ టెక్స్ టైల్ శాఖ ఏడీ సాగర్, పవర్ లూమ్ యజమానులు, ఆసాములు తదితరులు పాల్గొన్నారు.

# సత్యసాయి మందిరంలో హెల్త్ క్యాంప్..



**జమ్మికుంట, ఆగస్టు 04( మన వార్త ప్రతినిధి):** సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో సాయి మందిరంలో అపోలో డైగ్నోస్టిక్స్ హెల్త్ క్యాంప్ నిర్వహించారు. డాక్టర్ జడల శ్రీనివాస్ మరియు డాక్టర్ సత్యం సావిత్రి పర్యవేక్షణలో కొలెస్ట్రాల్, షుగర్, పలు పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమం లో సుమారు 50 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ ఒక్కరూ సభ్యత్వం తీసుకోవాలి..



**జమ్మికుంట, ఆగస్టు 04( మన వార్త ప్రతినిధి):** రాష్ట్రంలోనే అతిపెద్ద ఉపాధ్యాయ సంఘం అయినటువంటి పి.ఆర్.టి.యు.టిఎస్ అనుబంధంగా కొనసాగుతున్నందున టివిటీప సంఘం ప్రభుత్వ మోడల్ స్కూల్,జడ్పీ పాఠశాలలు,కేజీబీవీలలో పనిచేస్తున్న ఒకేషనల్ ట్రైనర్ లు ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా సభ్యత్వం తీసుకోవాలని తెలంగాణ ఒకేషనల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఇంజం శివకుమార్,ప్రధాన కార్యదర్శి చెరుకూరి రాములు,హరీష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రానున్న రోజుల్లో పి.ఆర్.టి.యు.టి.ఎస్ యూనియన్ తో సమస్యలు పరిష్కారం అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని కావున ప్రతి ఒక్కరు సభ్యత్వం తీసుకొని ప్రగతిపతానికి ముందడుగు వేయాలని కోరారు.


# ఆటో బైక్ డీ ఒకరికి గాయాలు



**శంకరపట్నం,ఆగస్ట్ 04(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

ఆటో, బైక్ ఢీకొని ఒకరికి గాయాలైన సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. మానకొండూర్ మండలం కొండపలకల గ్రామానికి చెందిన కొత్తిరెడ్డి గణపతి రెడ్డి(35) శంకరపట్నం మండలం చింతలపల్లి గ్రామానికి వెళ్లి వస్తుండగా చింతలపల్లి మూలమలుపు వద్ద ఎదురుగా వస్తున్న ఆటో ఢీకొనడంతో గణపతి రెడ్డి తలకు మరియు కాలుకు తీవ్రమైన గాయం అయి రోడ్డు మీద పడడంతో స్థానికులు 108 కు ఫోన్ చేయడంతో 108 సిబ్బంది ఈఎంటి సతీష్ రెడ్డి పైలెట్ గోపికృష్ణ సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రున్ని అంబులెన్స్ లోనికి తీసుకొని ప్రతిమ చికిత్స అందిస్తూ కరీంనగర్ గవర్నమెంట్ హాస్పిటల్ కు తరలించారు.

# రోడ్లు, డ్రైనేజి సమస్యలు త్వరగా పూర్తిచేయిస్తా



**–వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు**

**హాసన్ పర్తి ఆగస్టు 4 (మనవార్త ప్రతినిధి ) :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 1వ డివిజన్ పరిధిలోని మంత్రపురి కాలనీ, కాకతీయ కాలనీ కాలనీలలో పర్యటించి గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో స్మశాన వాటిక మరియు అంతర్గత రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా మారి ప్రజలు నడుచుకుంటూ వెళ్లే పరిస్థితి లేదని గమనించి సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరితిగతన పనులు పూర్తి చేపిస్తానని కాలనీ వాసులకు హామీ ఇచ్చిన గౌరవ వర్ధనపేట శాసనసభ్యులు విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు. ఈ కార్యక్రమంలో 1వ డివిజన్ అధ్యక్షుడు చిర్ర నరేష్ గౌడ్, సీనియర్ నాయకులు దేవరకొండ అనిల్, గడ్డం శివరాం ప్రసాద్ మరియు మంత్రపురి కాలనీ, కాకతీయ కాలనీల అధ్యక్షులు. కాలనీల కమిటీ సభ్యులు కాలనీల ప్రజానీకం తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# అమెరికాలో ఉన్నత చదువుల కోసం 55 లక్షలు ఆర్థిక సాయం చేసిన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం



**–ప్రతిభ ఉన్న విద్యార్థులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది...**

**– హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వొడితలప్రణవ్**

**వీణవంక ఆగష్టు 4, (మన వార్త విలేకరి):**

పట్టుదల ఉంటే మనిషి ఏదైనా సాధిస్తాడని దానికి నిదర్శనం మామిడాలపల్లి గ్రామానికి చెందిన మూల పావణి అని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు. ప్రతిభ ఉన్న విద్యార్థులను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, అమెరికాలో ఉన్నత చదువు చదవడానికి విద్యార్థినికి 55 లక్షల ఆర్థిక సాయం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని పేద విద్యార్థుల పట్ల ఇది కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి అని వారు అన్నారు. ఈ సందర్భంగా మోడల్ స్కూల్ లో చదివి అమెరికాలో సీటు పొందిన విద్యార్థినికి మామిడాలపల్లిలోని నివాసానికి వెళ్లి అభినందించారు. సాధారణ వ్యవసాయ కుటుంబంలో పుట్టి చిన్ననాటి నుంచే చదువులో ప్రతిభ కనబరుస్తున్న సరస్వతీ పుత్రికకు అమెరికాలో ఉచితంగా మాస్టర్స్ చేసే అవకాశం వచ్చింది. ప్రతిభావంతులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయశాఖ నుంచి అమెరికాలో ఉన్నత విద్య (మాస్టర్స్) అభ్యసించడానికి నలుగురు విద్యార్థులను ఫెలోషిప్తో ఎంపిక చేయగా,అందులో కొండా లక్ష్మణ్ బాపూజీ హార్టికల్చర్ యూనివర్సిటీలో బీఎస్సీ పూర్తిచేసిన వీణవంక మండలం మామిడాలపల్లి గ్రామానికి చెందిన మూల పావని కూడా ఉన్నది. అమెరికాలోని అబరాన్ యూనివర్సిటీలో మాస్టర్స్ పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయశాఖ ద్వారా రెండేళ్లకు ప్రభుత్వం 55.50 లక్షలు ఖర్చు ప్రభుత్వమే భరిస్తుందని వ్యవసాయ శాఖ మంత్రి నాగేశ్వరరావు ప్రకటించిన విషయం విధితమే కాగా అమెరికాలో ఉన్నద విద్య పూర్తి చేసి తెలంగాణ రైతులకు తాను నేర్చుకున్న విద్యను ఇక్కడ రైతులకు ఉపయోగపడేలా కృషి చేయాలని కోరారు రాష్ట్రంలో నలుగురు విద్యార్థులు ఎంపికగా అందులో హుజురాబాద్ వాసి ఉండడం గర్వకారణమని వారు అన్నారు. ఈ సందర్భంగా పావని తల్లిదండ్రులు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రిపై అండర్ గ్రౌండ్ డ్రైనేజీ

# నిర్మాణానికి కూనంనేని ప్రత్యేక నజర్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 4 ( మనవార్త ప్రతినిధి)**

కొత్తగూడెం : కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రిలో నెలకొన్న సమస్యల శాశ్వత పరిస్కారానికి అడుగులు పడుతున్నాయి, ఆస్పత్రిపై ప్రత్యేక ద్రుష్టి సారించిన కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రత్యేక చొరవతో రూ.1.36కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు. ఈ మేరకు తక్షణమే పనులు ప్రారంభించి పూర్తిచేయాలని ఆర్ అండ్ బి, మున్సిపల్ శాఖ, వైద్య శాఖ అధికారులను ఆదివారం ఆదేశించారు. ఆస్పత్రిలో విద్యుత్ సరఫరాకు సంబందించిన మరమ్మతులకు రూ.38లక్షలు కేటాయించారు. ఆస్పత్రి మరమ్మతులు, డయాలసిస్ కేంద్రం, ఆపరేషన్, ఐసియు గదుల పూర్తిస్థాయి మరమ్మతులు, సౌకర్యాల కల్పనకు రూ.50లక్షలు, పారిశుద్ధ్య సమస్య పరిస్కారానికి డ్రైనేజి నిర్మాణం, ఇతర మరమ్మతులకు రూ.48లక్షలు మంజూరు కాగా ఈ నిధులతో తక్షణమే పనులు ప్రారంభం కానున్నాయి. ఆస్పత్రిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజి వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు కూనంనేని తెలిపారు. మంజూరైన రూ.48లక్షల నిధులతో ఆస్పత్రి మరమ్మత్తులు, డ్రైనేజి నిర్మాణం చేపట్టనుండగా మరికొంత నిధులు మంజూరి సాధించి పూర్తిస్థాయిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిర్మాణం చేపట్టనున్నారు. త్వరలో పనులు పూర్తిచేయించి ప్రజలకు మెరుగైన ప్రభుత్వ వైద్యాన్ని అందుబాటులోకి తెస్తామని కూనంనేని తెలిపారు.

# సిపిఐ నూతన పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 4( మన వార్తా ప్రతినిధి )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలంలోని బాబుక్యాంపు (మెయిన్ రోడ్డు)లో నిర్మించిన పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవం కలదు. ప్రారంభకులు/ముఖ్యఅతిధులుగా పార్టీ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ డా.కే. నారాయణ, రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కామ్రేడ్ కూనంనేని సాంబశివరావు మరియు రాష్ట్ర/జిల్లా నాయకులు హాజరవుతున్నారు. కావున పార్టీ, అనుబంధ ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కాగలరు. అభినందనలతో ఎస్కే షాబీర్ భాష సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి.

# కండరక్షీణత వ్యాధి భాదితుల సంఘం మరియు యువచైతన్య ఇస్నాపూర్

## దివ్యాంగుల సంఘం ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవ వేడుకలు




**పటాన్ చెరువు ఆగష్టు 04 ( మన వార్త ప్రతినిధి ):** ప్రపంచ స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇస్నాపూర్ ప్రభుత్వ పాఠశాలలో కండరక్షీణత మరియు యువచైతన్య ఇస్నాపూర్ దివ్యాంగుల సంఘం ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ మస్కులర్ డిస్ట్రోఫీ అసోసియేషన్ టీ.ఎం.డీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మడపతి రవికుమార్ ఆధ్వర్యంలో కేకును కట్ చేసి వేడుకను నిర్వహించడం సభ్యులందరు ఒకరికొకరు ఫ్రెండ్షిప్ బ్యాండ్ లను మార్చుకుని శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ తమ ఆందాన్ని స్నేహం యొక్క గొప్పతనాన్ని పంచుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ అధ్యక్షుడిగా మెట్టుశ్రీధర్, ఓ.డి.ఎఫ్ డిసబుల్ ఎంప్లాయిస్ సెక్రటరీ అన్వర్ సాప్, బాపు వెంకన్న, వెంకోబా యువ చైతన్ ఇస్నాపూర్ దివ్యాంగుల సంఘం అధ్యక్షులు మహేష్ కంచిగారి మహేష్, కార్యదర్శి కంజర్ల జ్యోతి, కంచిగారి శ్రీనివాస్, పరిపూర్ణ, పద్మ, హాబీ సుల్తాన, బుజ్జి మహేష్, సిద్ధప్ప, రాము, అనిల్, తదితరులు పాల్గొనడం జరిగింది.

# రిజర్వేషన్ల నాణానికి ఒకవైపు అంబేద్కర్ అయితే మరోవైపు మందకృష్ణ మాదిగ



**వేములవాడ ఆగస్టు 04 ( మన వార్త ప్రతినిధి )**

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం 30 సంవత్సరాలుగా దేశంలో జరుగుతున్న పోరాటానికి సుప్రీంకోర్టు న్యాయమైన ముగింపునిచ్చిందని కూరెళ్ళ గ్రామం లో జరిగిన దండోరా జెండా ఆవిష్కరణ, విజయోత్సవ ర్యాలీ, మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేక కార్యక్రమం లో పలువురు నాయకులు అన్నారు. ఆగస్ట 1న వర్గీకరణ అమలు జరపాలని రాష్ట్రాలకు అధికారాన్నిస్తూ సుప్రీంకోర్టు తీర్పునిచ్చిన నేపద్యంలో కూరెళ్ళ గ్రామం లోని మాదిగ కాలనీ వద్ద ఎమ్మార్పీయస్ జెండా ఆవిష్కరణ చేసుకొని అక్కడ నుండి కూరెళ్ళ ప్రధాన కూడలి లో గల మహనీయ అంబేద్కర్ విగ్రహం వరకు మాదిగ మరియు అఖిల పక్ష నాయకుల ఆధ్వర్యంలో ర్యాలీ ప్రదర్శనను నిర్వహించారు. పెద్ద ఎత్తున నినాదాలతో టపాసులను పేల్చి మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీయస్ రాష్ట్ర నాయకులు యం యస్ పీ జిల్లా కో ఆర్డినేటర్ నల్ల చంద్ర స్వామి మాదిగ మాట్లాడుతూ దండోరా ఉద్యమ 30 ఏండ్ల కల వర్గీకరణ అని, వర్గీకరణ లేక విద్య ,ఉద్యోగ రంగాలలో మాదిగలు మరియు ఉప కులాలకు ఇప్పటివరకు తీవ్ర అన్యాయం జరిగిందని సుప్రీంకోర్టు తీర్పుతో అంబేద్కర్ గారు ఇచ్చిన రిజర్వేషన్ల ఫలాలకు సార్ధకత దక్కుతుందని దీంతో ఎస్సీ జాబితాలోని అన్ని కులాలకు వారి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ల అందుతాయని అన్నారు.